రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com





శనివారం | 2-5-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 661 పేజీలు: 2 వెల: రూ.2

# చాగొల్లు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి.. గ్రీన్ సిగ్నల్!

- ఫలించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషి
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన చుట్టుపక్కల గ్రామస్థులు
- రైల్వే అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమావేశం
- త్వరలో ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు
- ప్రైవేట్ భూమి అవసరమైతే ప్రజలు సహకరించాలి
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**ఉలవపాడు, మే1 (జాతీయ వార్త):** ఉలవపాడు మండలంలో దక్షిణం వైపు రైల్వే బ్రిడ్జి నిర్మాణ విషయంలో తలెత్తిన సమస్య... కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవతో ఎట్టకేలకు పరిష్కారమైంది. అండర్ బ్రిడ్జి స్థానంలో ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. చాగొల్లుకు తూర్పున, రైల్వే క్రాసింగ్ 175 వద్ద దీనిని నిర్మించబోతున్నారు. మండలంలోని చాగొల్లు, చాకిచెర్ల, పెదపట్టపుపాలెం, రామాయపట్నం పంచాయతీలలోని ప్రజలు శుక్రవారం సాయంత్రం... చాగొల్లు దగ్గర జాతీయ రహదారిపై పోలేరమ్మ తల్లి దేవస్థానం వద్ద సమావేశం కాగా... ఎమ్మెల్యే నాగేశ్వరరావు, రైల్వే అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదట సుబ్బరాయుడు సత్రం, తరువాత చాగొల్లు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించడానికి రైల్వే అధికారులు ప్రయత్నించారన్నారు. అయితే ఆ నిర్మాణం వల్ల నీళ్లు నిల్వ ఉండి, రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. రెండుసార్లు తాను కూడా అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వ్యతిరేకించానని చెప్పారు. గత ఎన్నికలకు ముందు కూడా ప్రజలు ఇదే సమస్యను నాకు చెప్పినప్పుడు, తప్పక పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమస్య గురించి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఎమ్మెల్యే వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను గౌరవించి, ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. గతంలో మంజూరైన అండర్ బ్రిడ్జిని నిర్మించే ప్రతిపాదనను రైల్వే అధికారులు వెనక్కి తీసుకున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. దాని స్థానంలో చాగొల్లు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరలోనే అనుమతులు వస్తాయన్నారు. నిర్మాణానికి అటవీ శాఖ భూమి సరిపోతుందని, ఒకవేళ ప్రైవేటు భూమి అవసరమైనప్పుడు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఓవర్ బ్రిడ్జికు తూర్పు వైపు నుంచి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉంది.. సుబ్బరాయుడు సత్రం గ్రామానికి లింకురోడ్డు కూడా కొత్తగా ఏర్పాటు చేస్తారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల మేలు కోరుతుందని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే తాము ముందడుగు వేస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సహకరించిన రైల్వే అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



## వేణుగోపాలస్వామి రథోత్సవం
# ట్రయిల్ రన్ సక్సెస్

**రథానికి పూజలు చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**ఉలవపాడు, మే1 (జాతీయ వార్త):** ఉలవపాడులోని వేణుగోపాలస్వామి దేవస్థానానికి చెందిన రథం శిథిలావస్థకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 80 లక్షల రూపాయల నిధులతో కొత్తగా రథాన్ని తయారు చేయించారు. ప్రస్తుతం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుండగా... ఈనెల 3వ తేదీ ఆదివారం రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కొత్త రథం ట్రయిల్ రన్ శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై రథానికి ప్రత్యేక పూజలు చేశారు. కొత్త రథాన్ని అత్యద్భుతంగా తయారు చేశారని నాగేశ్వరరావు అన్నారు. అనంతరం ఆలయానికి నాలుగు వైపులా రోడ్లలో భక్తులు ఉత్సాహంగా రథాన్ని లాగారు. ఈ రథోత్సవం ట్రయల్ రన్ సక్సెస్ అయింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రంగరాజు, టిడిపి నాయకులు రాచగర్ల శివ, బొడ్డు ప్రసాద్, బడితల శివప్రసాద్, ప్రభావతమ్మ, మద్దసాని మహేంద్ర, మాధవ తదితరులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యార్థుల ప్రభంజనం

**కందుకూరు, మే 1 (జాతీయ వార్త):** ఏపీ 10వ తరగతి పరీక్షా ఫలితాలలో కందుకూరు బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అపర్ణ (597/600), ఛార్మి (597) టాప్ మార్కులతో సత్తా చాటారు. అలాగే వీరితో పాటు 595(1), 594(2), 593(5), 592(2), 591(5), 590(4), మొత్తంగా 590 మార్కులకు పైన 21 మంది విద్యార్థులు, 580కి పైన 41 మంది, 550కి పైన 110 మంది, 500కి పైన 175 మంది మార్కులు సాధించి కందుకూరు పట్టణంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, ఎవరికీ సాధ్యం కాని రీతిలో ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. మా విద్యార్థులు సాధించిన ఈ అద్భుతమైన విజయం మాకెంతో గర్వకారణం అన్నారు.వారి క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమకు ఈ ఫలితాలే నిదర్శనమని కొనియాడారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ.. ఈ విజయంలో మా ఉపాధ్యాయ బృందం కృషి వెలకట్టలేనిదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, వారిని మానసికంగా సిద్ధం చేసి, ప్రతి విషయంలోనూ మార్గదర్శకులుగా నిలిచారని, పక్కా ప్రణాళికతో బోధించడం వల్లే ఈ ప్రభంజనం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్ర బాబు, డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.












## చలివేంద్రం ప్రారంభం

**ఉలవపాడు, మే 1 (జాతీయ వార్త):** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేని పురస్కరించుకొని ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ను ఉలవపాడు ఎస్ఐ జి.సుబ్బారావు ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మే డే సందర్భంగా సహాయ కార్యక్రమాలలో భాగంగా ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రంను ఆటో వర్కర్స్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. తమకు వచ్చే సంపాదనలోనే చందాలు వేసుకొని ప్రజలకు ఉపయోగపడాలని ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సి.హెచ్ ఇందిరావతి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ రాజారామ్, చిన్న,ఎస్. కే సుల్తాన్, పల్లపు సుల్తాన్, సూర్య ప్రకాష్ ,కోదండం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏలూరి నాగార్జున, దువ్వూరి జాన్, శివకుమార్, జువ్వికుంట వెంకటేశ్వర్లు, అంగన్వాడీలు గీత, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఇళ్ల గణన సర్వే ప్రారంభం



**ఉలవపాడు, మే 1 (జాతీయ వార్త):** జన గణన 2027 మొదటి దశలో మే ఒకటి నుండి ముప్పై వరకు జరిగే ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన లో భాగంగా ఎన్యూమరేటర్‌లు వారికి కేటాయించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ ను ఏవిధంగా లేఔట్ మ్యాప్‌లో గీస్తున్నారో అలాగే ఏవిధంగా సెన్సస్ నెంబర్ లు ఇండ్లకు కేటాయిస్తున్నారో ఏఎస్ఓ పుష్పలత శుక్రవారం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్‌లు పేరయ్య, మోహనరావు, జయలక్ష్మి, కార్తీక్ ఎన్యూమరేటర్లు సాత్విక, మానస పాల్గొన్నారు. జనగణన 2027లో భాగంగా ఇండ్ల జాబితా, ఇండ్ల గణనలో సెన్సస్ సిబ్బందికి ఉలవపాడు మండలంలోని ప్రజలు అందరూ కూడా సహకరించాలని అలాగే ఖచ్చిత మైన సమాచారం అందించాలని ఛార్జ్ ఆఫీసర్ అయిన తహశీల్దారు ఏవి రవి శంకర్ ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## అధికారులపై లోకాయుక్త కొరడా

*** ఇసుక తవ్వకాలలో నియంత్రణలో నిర్లక్ష్యం**
*** అక్రమాలకు తోడ్పడిన ప్రభుత్వ అధికారులకు భారీ వడ్డన * క్రమశిక్షణ చర్యలకు లోకాయుక్త చర్యలు**

**సింగరాయకొండ మే 1 (జాతీయ వార్త):** పిల్లి పాలు తాగుతూ ఎవరూ చూడలేదు మనకేం పర్వాలేదు అని విర్రవీగితే ఫలితం ఎలా ఉంటుందో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త.. అవినీతి అధికారులకు కళ్లు తెరిపించింది. ఇసుక రీచ్ లు పుష్కలంగా ఉన్న నదీ పరీవాహక ప్రాంతాల ఇసుక తవ్వకాలలో చోటు చేసుకున్న అక్రమాలపై ఆంధ్రప్రదేశ్ లోకా యుక్తలో నమోదయిన ఫిర్యాదు పై (1238/2021బి1, 1301/2021బి1 ) ఆంధ్ర ప్రదేశ్ ఉప లోకాయుక్త పి. రజని స్వయంగా విచారణ చేపట్టారు. ఈ ఫిర్యాదు పై విచారణ జరిపిన ఉప లోకాయుక్త ఇసుక తవ్వకాలలో అనుమతికి మించి తవ్వడం, అక్రమ రవాణాకి పాల్పడిన ఇసుక తవ్వకాల లైసెన్స్ పొందిన బి ఎస్ సి పి ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌కి మూడు కోట్లు వసూలు అపరాధ రుసుంతో పాటు అవినీతి అక్రమాలకు సహకరించిన అప్పటి ప్రభుత్వ అధికారులపై చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా హైకోర్టు డబ్ల్యూ పి నం 35899/2015 ఆదేశాలకు అనుగుణంగా సంబంధిత ఇసుక తవ్వకాలలో లైసెన్సు పొందిన సదరు కంపెనీ నుండి మూడు కోట్లు వసూలు చేయడం జరిగింది. దీనికి సంబంధించి విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించి అవినీతి అక్రమాలకు తోడ్పడిన అప్పటి గనులు మరియు భూగర్భ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహారెడ్డికి రెండు ఇంక్రిమెంట్‌లు నిలిపివేస్తూ చర్యలు చేపట్టింది. అదే విధంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బొమ్మిసెట్టి లత తో పాటు అప్పటి జరుగుమల్లి ఎస్సై షేక్ రజియా సుల్తానా బేగం లకు విదౌట్ క్యుమిలేటివ్ ఎఫెక్ట్ తో రెండు సంవత్సరాల పాటు వార్షిక ఇంక్రిమెంట్లు వాయిదా వేస్తూ చర్యలు చేపట్టారు. ఇప్పటికే సగానికి పైగా చెల్లింపు చేసినందున దీనిపై మరింత జోక్యం అవసరం లేదని ఉప లోకాయుక్త అభిప్రాయ పడుతూ రెండు ఫిర్యాదులను మూసివేసింది. అయితే హై కోర్టు ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని కేసును పున: పరిశీలించి సదరు సంస్థ పై తగిన జరిమాన విధించాలని ఉప లోకాయుక్త ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

## పది ఫలితాలలో కందుకూరు పబ్లిక్ స్కూల్ విజయ దుందుభి


**కందుకూరు, మే 1 (జాతీయ వార్త):** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కందుకూరు పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సత్తా సాటారు సిహెచ్ .వి. సంజన ( 596/600) మార్కులతో స్కూల్ ఫస్ట్ గా, ఏ. వైశాలి (591/600) మార్కులతో స్కూల్ సెకండ్, పీవీ ప్రణీత్ సాయి (587/600) వంటి అత్యుత్తమ మార్కులతో విజయభేరి మోగించారని పాఠశాల కరస్పాండెంట్ పి.వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ టి. పద్మావతి ఇద్దరు విద్యార్థులను అభినందించి ఒక్కొక్కరికి పదివేల రూపాయల నగదును అందించారు . ప్రధానోపాధ్యాయులు డి.బాల బ్రహ్మంగారు ఇద్దరు విద్యార్థులను ఆశీర్వదించి భవిష్యత్తులో మంచి స్థాయిని పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## సెయింట్ జోసెఫ్ విద్యార్థుల విజయభేరి




**ఉలవపాడు, మే 1 (జాతీయ వార్త):** ఉలవపాడు మండలంలో 10వ తరగతి ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 100 శాతం ఫలితాలు సాధించింది. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు వి.శ్రీవల్లి 591 మార్కులు, ఎం. వి. భార్గవ రెడ్డి 591 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానం సాధించారు. 550 కి పైగా 13 మంది, 500 కు పైగా 34 మంది విద్యార్థులు మార్కులు సాధించారని స్కూల్ కరస్పాండెంట్ కె. వి. వర్గీస్ తెలియజేశారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ కె.వి వర్గీస్ అభినందించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ రంగంలోని ఫిట్నెస్ సెంటర్లను కొనసాగించాలి

*** ఇఫ్టూ డిమాండ్ * మేడే జెండా ఆవిష్కరణ**
*** బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి**

**ఉలవపాడు, మే 1 (జాతీయ వార్త):** ఆటో, మోటార్ వాహనాలకు ఫిట్ నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే ఫిట్‌నె స్ సెంటర్లను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ఉలవపాడు మండలం ట్రక్కు ఆటో ఆర్కర్స్ అసోసియేషన్ (ఐ యఫ్ టి యు అను బంధం )మండల అధ్యక్షులు కామ్రేడ్ షేక్ ఇస్మాయిల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉలవపాడు మండల కేంద్రంలో మే డే సందర్భంగా సచివాలయం ఒకటికి ఎదురు ట్రక్ ఆటో వర్కర్స్ అసోసియేషన్ (ఐయఫ్ టి యు అనుబంధం) ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని నిర్వహించారు. మేడే జెండాను ట్రక్కు ఆటో వర్కర్స్ అసోసియేషన్ (ఐయఫ్ టి యు అనుబంధం) మండలాధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణకు ముందు ట్రక్ ఆటో వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని స్థానిక ఉలవపాడు ఎస్సై సుబ్బారావు ప్రారంభించారు, అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ర్యాలీ అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు, ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఆర్.మోహన్ మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు పురి తాళ్లు బిగిస్తూ కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ యాక్ట్‌ను సవరించిందన్నారు. అలాగే ఆటో ట్రక్ ఆటో ఇతర రవాణా రంగ కార్మికులకు దొంగ దెబ్బ తీస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, ఈ చలానాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రక్ ఆటో వర్కర్స్ అసోసియేషన్ నాయకులు పున్నెపల్లి మస్తాన్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కే నాంచార్లు,ట్రక్ ఆటో వర్కర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బండి సుబ్బారావు, ఎస్ ఎస్ కే ఖాదర్ భాషా, ట్రక్కు ఆటో వర్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రళయ కావేరిబాబు, ఎస్.కె సత్తార్ షేక్ సుల్తాన్ భాష , పాల కీర్తి శివ, సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546